# బేరగాడు

రచన :

" శ్రీహరి "

★

"అరే గంగులూ!......ఈ రెండణాలు తీసుకొని పోస్టాఫీసుకెళ్ళి అర్జంటుగా రెండు కార్డులు తీసుకు రారా......" అజ్ఞాజారీచేసాడు 'రాంబాబు'—క్రొత్తనౌకరు గంగులకు.

"అలాగలాగే......చిత్తంబాబుగారూ......"అంటూ గంగులు కార్యార్థమై వెళ్ళాడు.

*　　*　　*　　*

"కార్డు ఎంత కిస్తావయ్యా?......ఓ స్వాములు!" గంగులు ప్రశ్నించాడు స్టాంపుడీలరు స్వాముల్ని వుద్దేశించి.

"మూడు కాన్లు"—స్టాంపుడీలరు జవాబు.

"అ—మరీనూ—సరిగా చెప్పు. ఇచ్చేమాట చెప్ప వయ్యా కరకట్టుగా మాట్టాత్తావేంటి?......"

"ఇచ్చేమాటా లేదు పుచ్చుకునేమాటా లేదు. ఇదేమన్నా చేపలబజా రనుకొన్నావా?—బేరాలకి......"

"ఆ అందుకునే మరి—మనకి మనికీ పేచీలేకుండా ఈ రెండణాలు తీసుకొని మూడే మూడు కార్డులు చేసుకు నివ్వు......"

"అ ఏమిటయ్యేవ్? ... ... ఉన్నకొలది సృతిమించి రాగాన్న పడుతుంది. రెండణాలకు మూడెలా వస్తాయ్? మూడు కార్డులు మూడు మూళ్ల తొమ్మిదికాన్లు......బేడా కానీ ఔతే!......"

"భలే బాగా సెప్పినావయ్యా!......అ కానీ కూడా ఇచ్చుకునే టట్టయితే, నీ కాళ్ళందుకు పట్టుకుంటాం నాయనా......"

"క్రొత్తమనిషిలా వున్నావ్! ... గౌర్నమెంటు వ్యాపారంలో బేరాలుండవు"

"మూడు కొన్నపుడు ఒక్క కానీ తగ్గిచ్చుకోమంటే... ఆ గౌర్నమెంటు వెధవసాదంతా చెప్తావేంటయ్యా. ఎటువంటి వ్యాపారమౌతేమటుకు...బేరం గీరం అంటూ లేకపోతే దివాళా దియ్యాదూ"—

"ఓ అబ్బి!...నీతోటి కాలయాపన...ఇప్పటికే అరగంటయింది—వచ్చినదారిని వెళ్ళిపో..."

"ఏమిట్రోయ్?...కిటికీలోన కూర్చుని పేల్తున్నావ్? బయటికి రా నీ తడాఖా..."

"అ ఏం చేస్తావ్?...వస్తూన్నా..."

"..............................."

*　　*　　*　　*

"అరే గంగులూ అదేంటిరా ఏడుస్తూ ... ... వుత్త చేతుల్తో వస్తూన్నావ్......ఏమి తగలేసు కొచ్చావ్?...... నీకేది చెప్పినా ఇలానే చేస్తూంటావ్...ఏం జరిగిందిచెప్పు"

"బేడకి మూడు కార్డులు చేసుకుయివ్వమంటే యివ్వనంటే యివ్వనన్నారు. ఒక్క కానీ తగ్గిచ్చుకుంటే వాళ్ళ సొమ్మేంపోయె............పైపెచ్చు ఆసాములు గాడిద కొడుకు, నలుగుర్ని తీసుకొచ్చి గెంటించాడు...వూ...వూ" ఏడుస్తా గంగులు జవాబిచ్చాడు.

"అర్ధమయింది - అర్ధమయింది...హ్వా...హ్వా...హ్వా భలేవాడివిరా వుండదగినోడివి. గౌర్నమెంటు ఆఫీసులో బేరాలుండవురా పిచ్చోడా! అసలు నిన్నెవరు బేరం చెయ్యమన్నారు?..."

"మీరే కదండి! ... ... నిన్న వంకాయలు బేరం చేయకుండా తెచ్చానని కోప్పడ్డారు !!!"


కార్డొలిన్ (ఆస్తమా క్యూర్)

కార్డొలిన్ అనునది ఆస్తమాకు అమూల్యమయిన మందు. శ్వాసకోశ సంబంధమైన ఉబ్బసము (పిల్లికూతల మాదిరి) శ్వాసము, యీడ్పు, ప్రతిరకమున్నూ, శరీరములో విషమును వ్యాపింపజేయు శ్వాసనిరోధమును జేయునట్టియు శక్తిని లోపింపజేయునట్టిన్నీ, ఆరోగ్యమును చెఱచి హృదయమును దౌర్బల్యముజేయు యేవిధమైన వుబ్బసమునకు గాని అమోఘముగా పనిచేయును.

కార్డొలిన్ (ఆస్తమా క్యూర్) మందు చిన్నచిన్న గొట్టములందు అమర్చబడి యుండును. ఆస్తమాకు సంబంధించిన శ్వాసకోశములోని కూతలను, హృదయ సంబంధమైన శ్వాసనిరోధకములను నివారణచేయుటకు శక్తిగల ఓషధుల, నిర్ణీత ప్రమాణములలో చేర్చబడియున్నది. ఆదర్శప్రాయమైన ఆస్తమా పేషెంటు శ్వాసమాడకుండా బాధపడుచుండి మరుక్షణమున సాధారణ వ్యక్తివలె శ్వాసింపగలుగుటకు కారణమేమి? కార్డొలిన్ (ఆస్తమా క్యూర్) ఒక గొట్టము వాడుటయే! తీవ్రమైన శ్వాసనిరోధక బాధను నివారించుటకును కొలది గొట్టములు మాత్రమే చాలును.

ఒక ప్యాకెట్ వెల రు. 12—0—0

ధనలక్ష్మి అండ్ కో.,

సౌకారుపేట, — మద్రాసు-1